ఆంధ్రజ్యోతి
andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.4 । కనిష్ఠం 24.8
నిజామాబాద్ జిల్లా వార్తలు
5
గురువారం 22 ఆగస్టు 2024





• ఎత్తొండలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

రైతులు ఆందోళన చెందొద్దు

- ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది
- రైతు సంఘాల నేతలు ఆందోళన విరమించాలి
- అధికారులే గ్రామాలకు వచ్చి వివరాలను సేకరిస్తున్నారు
- రేషన్‌కార్డు నిబంధన లేకుండా రైతులందరికీ రుణమాఫీ
- విలేకరుల సమావేశంలో బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 21: రైతులు ఆందోళన పడవద్దు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తుంది. రైతు సంఘాల నేతలు ఆందోళనలు విరమించండి. సమస్యలను తాము పరిష్కరిస్తాం' అంటూ మాజీ మంత్రి, బోధన్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ కాని రైతులు ఆందోళనలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారులు మీ వివరాలను సేకరిస్తారని ఆయన తెలిపారు. రైతులు వివరాలను అధికారులకు అందించాలని కోరారు. జిల్లాలో రుణమాఫీ కాని రైతుల విషయాలు తమ దృష్టికి రాగానే కలెక్టర్‌తో చర్చించామన్నారు. రుణమాఫీపై వివరాలు సేకరించేందుకు మండలాలకు నోడల్ అధికారులను నియమించామన్నారు. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రాధాన్యం కాదని ఎమ్మెల్యే అన్నారు. పది సంవత్సరాలు పాలన చేసి ప్రజలను మోసం చేసిన పార్టీలను నమ్మాల్సిన పని లేదని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 31వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తుందన్నారు. రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయని అన్నారు. సాంకేతిక కారణాల వల్ల రైతులు రుణమాఫీ కాకుండా ఇబ్బంది పడుతున్నారని ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పటికే బ్యాంకు అధికారులతో చర్చలు జరిపామన్నారు. అర్హులైన రైతుల వివరాలను ప్రభుత్వానికి పంపిస్తున్నారని అన్నారు. జిల్లాలో వారం రోజుల పాటు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు గ్రామాలకు వస్తారని అన్నారు. రుణమాఫీ కాని వారు అంతా వారికి వివరాలను ఇవ్వాలన్నారు. రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని అర్హులైన వారందరికి జరుగుతుందని ఆయన తెలిపారు. సంఘాల నేతలు మరోసారి ఆలోచించాలని ఆయన కోరారు. వారు చేస్తున్న ఆందోళనలు ఆపి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులందరికీ రుణమాఫీ అయ్యే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. లక్షల కోట్ల బాకీలు చేసిన రైతులకు సంబంధించి రుణమాఫీ బీఆర్ఎస్ నేతలు చేయలేదని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శులు గడుగు గంగాధర్, నగేష్‌రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, జావెద్ అక్రమ్, రత్నాకర్, భక్తవత్సలం, విపుల్‌గౌడ్, సంతోష్, శ్రీనివాస్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ధర్నా

సుభాష్‌నగర్: రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ అందలేదని వెంటనే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



దరఖాస్తుల వెల్లువ

- జిల్లాలో రుణమాఫీ కోసం దరఖాస్తులను అందజేస్తున్న రైతులు
- జిల్లా వ్యాప్తంగా రైతుల వివరాలు సేకరిస్తున్న నోడల్ అధికారులు
- రుణమాఫీ కోసం ఇప్పటి వరకు ఏడువేలకు పైగా దరఖాస్తుల స్వీకరణ

నిజామాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రైతు రుణమాఫీ కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు అధికారులు స్వీకరిస్తున్నారు. రెండు రోజులుగా రైతువేదికల్లో రుణమాఫీ కాని రైతుల నుంచి వివరాలను సేకరిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 7వేలకు పైగా దరఖాస్తులు రైతులు అధికారులకు చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలోని నోడల్ అధికారులు ఈ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రుణమాఫీ కాని రైతులు అధికారులకు దరఖాస్తులు ఇవ్వడంతో పాటు పలుచోట్ల ఆందోళనలు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రుణమాఫీ కాని రైతుల నుంచి అధికారులు మాత్రం పూర్తి స్థాయిలో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

సాంకేతిక సమస్యలతో అందని రుణమాఫీ

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసింది. జిల్లాలోని రెండులక్షల లోపు రుణం ఉన్న రైతులకు మాఫీ చేసింది. వారి ఖాతాల్లో డబ్బులను జమ చేసింది. సాంకేతిక సమస్యల ద్వారా రుణమాఫీ కొంత మంది రైతులకు కాలేదు. వివిధ బ్యాంకుల పరిధిలో ఈ రైతులు ఉన్నారు. వారంతా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బ్యాంకుల వద్ద ధర్నా చేశారు. ఎక్కువ మంది రైతులు ఉండటంతో ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లడంతో నోడల్ అధికారులను మండల వారీగా నియమించారు. వారి ద్వారా రుణమాఫీ కాని రైతుల నుంచి వివరాలను సేకరిస్తున్నారు. జిల్లాలో వివిధ మండలాల పరిధిలో లక్ష లోపు, లక్షన్నర లోపు, రెండు లక్షలలోపు రుణాలు కాని రైతుల వివరాలను మండలాల పరిధిలో నియమించిన నోడల్ అధికారులు సేకరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా రైతువేదికల్లో రైతుల నుంచి ఈ వివరాలను తీసుకుంటున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆయా మండలాల పరిధిలో సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని సుమారు ఏడు వేలకు పైగా రైతుల నుంచి వివరాలను సేకరించారు. మరో వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని గ్రామాల పరిధిలో ఈ వివరాలను సేకరించేందుకు అధికారులు నిర్ణయించారు. గ్రామాల వారిగా వివరాలను తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఇవ్వగానే వీరి వివరాలను నమోదు చేయనున్నారు. కొంత మందివి ఆధార్, మరికొంత మందివి రేషన్‌కార్డు, ఇంకా కొంత మంది రైతులవి పట్టాదారు పాసుపుస్తకాల్లో ఉన్న చిన్న సాంకేతిక సమస్యల వల్ల ఈ రుణమాఫీ కాలేదు. ప్రభుత్వం ఆప్షన్ ఇవ్వగానే వా రందరికి చేసే విధంగా ఈ దరఖాస్తులను తీసుకుంటున్నారు.

పలు చోట్ల రైతుల ఆందోళనలు

జిల్లాలో రుణమాఫీ కాని రైతులు పలు మండలాల పరిధిలో ఆందోళన నిర్వహిస్తున్నారు. కొన్ని బ్యాంకుల పరిధిలో ఏ రైతుకు రుణం మాఫీ కాకపోవడంతో వాటి పరిధిలో కూడా ఈ ధర్నాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ప్రతిరోజు ఈ ఆందోళనలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని రైతులందరికి ఏకకాలంలో చేయాలని నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పార్టీనే కాకుండా రైతు ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 24న ఆర్మూర్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించేందుకు వివిధ సంఘాల నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. రైతులందరికి రేషన్‌కార్డు లేకుండా పట్టాదారు పాసుపుస్తకం ఆధారంగా ఏకకాలంలో రుణమాఫీ చేయాలని కోరుతున్నారు. ఆలోపే నిబంధనలను మార్చి అందరి రైతులకు మాఫీ అయ్యే విధంగా ఈ వివరాలను అధికారులు తీసుకుంటున్నారు. ప్రభుత్వం విడుదల చేసే మార్గదర్శకాలకు అనుగుణంగా చాలా మంది రైతులకు రుణమాఫీ అవుతుందని అధికారులు తెలిపారు.

రుణమాఫీ కాని వారు దరఖాస్తు చేసుకోవాలి..

కోటగిరి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 2లక్షల రుణమాఫీలో అర్హత సాధించని రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. కోటగిరి ఉమ్మడి మండలంలోని కోటగిరి, ఎత్తొండ, పొతంగల్ రైతు వేదికలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. రైతులు అప్లికేషన్‌తో ఆధార్ కార్డు, అకౌంట్ నెంబర్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్‌లతో దరఖాస్తులు సమర్పించాలన్నారు. రైతు వేదికల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సందీప్, గౌస్, ఆస్మా బేగం, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా మాఫీ చేయాలి..

కమ్మర్‌పల్లి: ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతునాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతలందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా వాగ్దానం చేసినప్పటికీ కొర్రీలు పెడుతూ రుణమాఫీ చేయడంలేని విమర్శించారు. ఇప్పటికీ సుమారు 40శాతం మంది రైతులు రుణమాఫీ జరగక పోవడంతో అనేక అవస్థలు పడుతూ బ్యాంకులు, వ్యావసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు రెంజర్ల గంగారాం, బద్రి, వేముల శ్రీనివాస్ రెంజర్ల మధు, బద్దం చిన్నారెడ్డి, అవారి గంగారెడ్డి, హరీష్ రెడ్డి రెంజర్ల మహేందర్, మోహన్, ఏనుగు రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



• కమ్మర్‌పల్లిలో రోడ్డుపై బైఠాయించిన రైతులు



• దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

• కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 21: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలో బుధవారం కమిషనర్ ఎం.మకరంద్‌తో కలిసి బోర్గాం(పి) శివారులోని నాన్ లేఅవుట్ ప్లాట్లను ఆయన పరిశీలించారు. మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా అధికారులు పరిశీలించాలన్నారు. ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నెంబర్, ప్లాట్ అప్లికేషన్ సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులను కోరారు. దరఖాస్తుదారులను అనవసర ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లే ముందే వారికి సమాచారం ఇవ్వాలన్నారు. పరిశీలన తర్వాత ప్రభుత్వ స్థలమా? ప్రైవేటు స్థలమా? అని పక్కాగా నిర్ధారించుకోవాలని ఆయన అన్నారు. కలెక్టర్ వెంట టౌన్‌ప్లానింగ్ అధికారులు ఉన్నారు.



కోచింగ్‌ల పేరిట నిధుల స్వాహా!

- వెలుగులోకి బదిలీ అయిన డీఎస్సీడీవో శశికళ అక్రమాలు
- అక్రమాలల్లో వార్డెన్ పాత్రపై ఆరోపణలు
- డీపీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు
- నేటికీ స్పందించని అధికారులు
- ఇటీవల వసతిగృహాల్లో ఏసీబీ తనిఖీలు



నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 21: నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గత వేసవి సెలవుల్లో నిర్వహించిన కోచింగ్‌లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి (డీఎస్సీడీవో)గా పనిచేసి ఇటీవల బదిలీ అయిన శశికళ అనేక అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. నగరంలోని నాందేవ్‌వాడలో ఉన్న రెగ్యులర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, గ్రూప్-2, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అభ్యర్థులకు కోచింగ్ ఇస్తారు. కానీ ఈ యేడాది గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు గాను ప్రభుత్వం అదనంగా మరో వంద మంది అభ్యర్థులకు కోచింగ్‌తో పాటు ఉచిత వసతి, భోజనం కల్పించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారికి ఆదేశాలు ఇచ్చింది. ఇదే అదనుగా కోచింగ్ పేరుతో సదరు అధికారిని అనేక అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం. నగరంలోని గిరిరాజ్ కళాశాలలో కోచింగ్ ఇవ్వగా పక్కనే ఉన్న షెడ్యూల్డ్ కులాల వసతిగృహంలో అభ్యర్థులకు భోజనం ఏర్పాట్లు చేశారు. వసతిని మాత్రం దుబ్బ ప్రాంతంలో ఓ ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. కానీ భోజనాల ఖర్చు, వసతి అద్దెను మాత్రం ఓ వార్డెన్‌కు ఇన్‌చార్జిగా ఇచ్చి అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఇటీవల విద్యార్థి సంఘాలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాయి. రెండు సార్లు ప్రజావాణిలో కోచింగ్ పేరుతో అక్రమాలకు పాల్పడినట్లు డీపీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినా.. అధికారులు మాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడు అక్రమాలకు పాల్పడిన అధికారిని మెదక్‌కు బదిలీ కాగా ప్రస్తుతం నూతన అధికారిని బాధ్యతలు స్వీకరించగా విచారణ అటకెక్కింది.

కోచింగ్ డబ్బులు నేరుగా జేబుల్లో..

మూడు నెలల పాటు గ్రూప్-1, గ్రూప్-2 అభ్యర్థులకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా దానికి సంబంధించిన నిధులు నేరుగా డీఎస్సీడీవో, వార్డెన్ జేబుల్లోకి వెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. గిరిరాజ్ కళాశాలలో కోచింగ్ కోసం ఉచితంగానే తరగతి గదులు వాడుకోగా భోజనం ఎస్సీ వసతిగృహంలో ఏర్పాటు చేశారు. మూడు నెలల పాటు అద్దెకు తీసుకున్న ప్రైవేటు భవనం అద్దె మాత్రం భవన యజమానికి కాకుండా అధికారుల అకౌంట్‌లోకి పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. భవన యజమానికి తూతూ మంత్రంగా అద్దెను ఇచ్చి మొత్తం అద్దెను వార్డెన్, డీఎస్సీడీవోలు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. కమ్మర్‌పల్లి రెగ్యులర్ వార్డెన్‌గా ఉన్న మారుతికి డిచ్‌పల్లి వసతి గృహ బాధ్యతలు ఇన్‌చార్జిగా ఇవ్వగా నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల హాస్టల్ బాధ్యతలు సైతం ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. కోచింగ్ సమయంలో వసతితో పాటు భోజన సౌకర్యాలన్నీ సదరు వార్డెన్‌కే అప్పగించడంపై అనేక ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వార్డెన్‌ల అధ్యక్షుడిగా ఉన్న మారుతి డీఎస్సీడీవోతో సన్నిహితంగా ఉంటూ అనేక అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఇటీవల ఏసీబీ అధికారులు వసతిగృహాలపై తనిఖీలు నిర్వహించగా వార్డెన్‌లంతా సమావేశమై మళ్లీ తనిఖీలు జరిగితే అందరం ఏకతాటిపై ఉండాలని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. గతంలో పనిచేసిన డీఎస్సీడీవో శశికళ అక్రమాలు బయటపడితే తాము కూడా అందులో ఇరుకుంటామని అక్రమాలకు పాల్పడిన వార్డెన్‌లు బయపడుతున్నట్లు సమాచారం. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి కోచింగ్ పేరుతో అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బదిలీ అయినప్పటికీ సమగ్ర విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



పదిమంది ఎస్సైల బదిలీ

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 21: నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పది మంది ఎస్సైలను బదిలీ చేస్తూ సిపి కల్మేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్మూర్ ఎస్సై-1 గా పనిచేస్తున్న ఎం.గంగాధర్‌ను నిజామాబాద్ ఐదవ టౌన్ ఎస్సై-1గా బదిలీ చేశారు. ఐదవ టౌన్ ఎస్సై వెంకట్రావును ఆరవ టౌన్ ఎస్‌హెచ్‌వోగా ఇటీవల జరిగిన బదిలీలలో కమ్మర్‌పల్లి నుంచి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన రాజశేఖర్‌కు మాక్లూర్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. బోధన్ టౌన్ ఎస్సై మచ్చేందర్‌ను బోధన్ రూరల్ ఎస్‌హెచ్‌వోగా, నగరంలోని ఒకటవ టౌన్ ఎస్సై-1గా పనిచేస్తున్న విక్రమ్‌ను మోర్తాడ్ ఎస్‌హెచ్‌వోగా, ఎస్‌బిలో పనిచేస్తున్న సాయన్నను రుద్రూర్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. విఆర్‌లో ఉన్న పాండేరావును నగరంలోని ఒకటవ టౌన్ ఎస్సై-1గా, గోవింద్‌ను ఆర్మూర్ ఎస్సై-1గా, ఇంద్రకరణ్‌రెడ్డిని ఆర్మూర్ ఎస్సై-2గా బదిలీ చేశారు. ఆర్మూర్‌లో ఎస్సై-2గా పనిచేస్తున్న గంగాధర్‌ను విఆర్‌కు బదిలీ చేస్తూ సిపి ఉత్తర్వులు జారీ చేశారు.



మురికి కాలువలో బాలిక గల్లంతు

● గాలింపు చర్యలు చేపట్టిన డిజాస్టర్ సిబ్బంది



చిన్నారి అనన్య



గాలింపు చర్యలు చేపడుతున్న సిబ్బంది

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 21: నిజామాబాద్ నగరంలో ఓ మురికి కాలువలో రెండేళ్ల బాలిక గల్లంతైన ఘటన వెలుగులోకి వచ్చింది. నగరంలోని వర్నిరోడ్‌లోగల ఫారెస్టు శాఖ కార్యాలయం సమీపంలో ఉన్న ఆనంద్‌నగర్‌లో బాలిక అనన్య (2) ఆడుకుంటూ ఇంటిపక్కనే ఉన్న మురికి కాలువలో పడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. విషయం గమనించిన బాలిక తల్లి ఏడుపులు విని స్థానికులు అక్కడికి చేరుకొని విషయాన్ని పోలీసులకు, డిజాస్టర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది మురికి కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం సాయంత్రం వర్నిరోడ్ ప్రాంతంలో భారీ వర్షం కురవగా కాలువలో నీటి ప్రవాహం పెరిగింది. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో బాలిక కాలువలో కొట్టుకుపోయింది. బాలిక ఆచూకి కోసం డిజాస్టర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టిన ఇంకా బాలిక ఆచూకి లభ్యం కాలేదు. బాలిక తండ్రి మారుతి సేల్స్‌మన్‌గా పనిచేస్తున్నాడు. తల్లి స్థానికంగా పలువురి ఇళ్లలో వంటపని చేస్తు జీవనం కొనసాగిస్తోంది. ఘటనా స్థలానికి పోలీసులతో పాటు మున్సిపల్ సిబ్బంది చేరుకొని ప్లొక్లెయినర్‌తో కాలువ నీటిని మళ్లిస్తూ బాలిక ఆచూకీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి నగర పాలక సంస్థ కమిషనర్ మంద మకరంద్ చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు.

నిజామాబాద్‌లో భద్రాచలం తలంబ్రాల పంపిణీ



తలంబ్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 21: నిజామాబాద్ నగరంలో భద్రాచలం సీతారామస్వామి తలంబ్రాలను పంపిణీ బుధవారం చేపట్టారు. గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్తసమాజం ధార్మిక సంస్థ వంద కిలోల తలంబ్రాలను పంపిణీ చేస్తున్నారు. నిజామాబాద్‌లోని కోట గల్లి హనుమాన్ మందిరంలో రెండు గంటల పాటు భక్తులచే రామస్మరణ చేయించి ఈ తలంబ్రాలను పంపిణీ చేశారు. సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ తలంబ్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విష్ణు పంతులుతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేజీబీవీలలో బదిలీలకు షెడ్యూల్ విడుదల

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 21: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్‌టి, సీఆర్‌సి, పిఈటీ, ఏఎన్‌ఎం, అకౌంటెంట్ల బదిలీలకు షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్షా తెలంగాణ ఆదేశాల మేరకు షెడ్యూల్ విడుదలైనట్లు ఆయన తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా బదిలీలు నిర్వహించనున్నారు. ఈనెల 22న బదిలీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల కానుంది. 22, 23, 24 తేదీలలో ఆన్‌లైన్‌లో బదిలీలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నారు. 25న కేటగిరిల వారిగా పాయింట్ల ప్రకారం జాబితాను ప్రకటించనున్నారు. 26న అభ్యంతరాల స్వీకరణ, 27న అభ్యంతరాల పరిశీలన, 29న తుది జాబితా ప్రకటన, 30, 31తేదీలలో అంతర్గత జిల్లా వారిగా వెబ్ ఆప్షన్ల వెనులుబాటు, సెప్టెంబర్ 1న మ్యానువల్ బదిలీలు, 2న ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీలు, 3, 4 తేదీలలో ఇంటర్ డిస్ట్రిక్ట్ వెబ్ ఆలాట్‌మెంట్, 5న బదిలీ అయిన స్థానాల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు జిల్లాలోని కెజిబివిలలో పనిచేస్తున్న సిబ్బంది కేటగిరిల వారిగా బదిలీలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

సీనియర్ సిటిజన్ల పాత్ర చాలా గొప్పది



సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న లాయన్ నివేదన గుజరాతీ

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సుమారు 13 సీనియర్ సిటిజన్ ఫోరం గౌరవ సభ్యులకు జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసిన జీజీ ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు లాయన్ నివేదన గుజరాతీ ఎంజేఎఫ్ అనంతరం ఫోరం అధ్యక్షులు దొండి నారాయణ్‌వర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో సమాజ అభివృద్ధి కొరకు సీనియర్ సిటిజన్ పాత్ర చాలా పెద్ద ఎత్తున ఉంటుందని వారి అమూల్యమైన అభిప్రాయాలు సమాజాభివృద్ధికి తీసుకోవాలని వారు సూచించారు. అందులో భాగంగానే ఇట్టి కార్యక్రమంలో జీజీ ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు లాయన్ నివేదన గుజరాతీ ఎంజేఎఫ్‌లు మాట్లాడుతూ అంతర్జాతీయ సీనియర్ సిటిజన్ దినోత్సవం యుఎస్‌లో 1988లో ఆగస్టు 21న నాటి అమెరికా అధ్యక్షులు రోనాల్డ్ రిగాన్ ఇట్టి దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం జరిగిందని అదేవిధంగా సీనియర్ సిటిజన్ హక్కుల న్యాయవాది మాజీ అమెరికా అధ్యక్షులు బెంజ్‌మాన్, హరిసన్ జన్మదినాన్ని పురస్కరించుకుని యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 21న ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారని కొనియాడారు. సన్మానం పొందిన వారిలో ఫోరం అధ్యక్షులు దొండి నారాయణవర్మ, కార్యదర్శి సిహెచ్ గంగాధర్, కోశాధికారి ఎం. సాయన్న, విశ్రాంతి ఉద్యోగ సంఘ గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి, కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, మాల్లారెడ్డి,ముత్తన్న, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, అల్లాపూర్ గంగామోహన్, ఓడ్డెన్న, లక్ష్మారెడ్డి, సుదర్శన్, నర్సయ్య, నరహరి, నర్సింలు, రోటరీ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డీజే దయానంద్, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, ఆనంద్, కాశీనాథ్, సునీల్, రేణు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వాహనాలు సీజ్

ఏర్గట్ల, ఆగష్టు 21: మండల కేంద్రంలో బుధవారం ఆర్మూర్ ఆర్టీఏ అధికారులు పలు వాహనాలను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనాలకు నెంబర్‌ప్లేట్స్, హెల్మెట్ ధరించని, సరియైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసినట్లు మోటార్ వెకిల్ ఇన్స్‌పెక్టర్ వివేకానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ట్రాఫిక్ సీఐ రమేష్, ఎస్సై రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సులో బంగారు గొలుసు చోరీ

నవీపేట,ఆగస్టు21: పడిగెల అనసూయ అనే మహిళకు చెందిన మూడు తులాల బంగారం, రూ.10వేల నగదుతో పాటు ఆధార్ కార్డును మంగళవారం సాయంత్రం బస్సులో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. మెట్‌పల్లికి చెందిన అనసూయ సోమవారం నవీపేటలో ఉన్న తన సోదరుడు కొండ ప్రవీణ్ ఇంటికి రాఖీ పండుగ కొరకు వచ్చింది. తిరిగి మంగళవారం సాయంత్రం మెట్‌పల్లి వెళ్లడానికి నవీపేట బస్టాండ్‌లో భైంసా నుంచి నిజామాబాద్ వెళ్తున్న ఆర్డీనరీ ఆర్టీసీ బస్సులో ఎక్కగా బస్సు రైల్వేగేటు దాటిన తర్వాత కండక్టర్‌కు ఆధార్ కార్డును చూయించడానికి హ్యాండ్ బ్యాగ్‌ను తెరవగా అందులో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు, రూ.10వేల నగదుతో పాటు ఆధార్ కార్డు మాయమయ్యాయి. వెంటనే బస్సులో ఉన్న ప్రయాణికులను వాకబు చేసినప్పటికీ వాటి ఆచూకీ లభించలేదు. బాధితురాలి వద్ద కనీసం బస్సు టికెట్టుకు డబ్బులు గాని, ఆధార్ కార్డు గాని లేకపోవడంతో కండక్టర్ ఆమెను జానకంపేట బస్టాండ్ వద్ద దించివేశాడు. ఈ విషయంపై బుధవారం సాయంత్రం నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నానని బాధితురాలు పేర్కొన్నారు.

ఎస్సారెస్పీలో తమిళనాడు నీటి పారుదలశాఖ
అధికారుల సమీక్షా సమావేశం



పోచంపాడ్‌లో సమావేశంలో పాల్గొన్న తమిళనాడు అధికారులు

మెండోర, ఆగస్టు21: శ్రీరాంసాగర్‌ప్రాజెక్టు అతిథిగృహంలో తమిళనాడు రాష్ట్ర నీటి పారుదల శాఖ అధికారులు ఎస్సారెస్పీ ఆయకట్టు నీటి వినియోగపు సంఘం రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీటి వినియోగపు సంఘం ఉండేవని అని ఇప్పుడు మనుగడలో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గతంలో పని చేసిన నీటి వినియోగపు సంఘం రైతులతో నాయకులతో అధికారలు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వివరాలను సేకరించారు. రైతులు గతంలో మాదిరిగానే నీటిత సంఘాలు ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో రైతుల వివరాలు సేకరించి నివేదికను ఉన్నత అధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్ ఒరిస్సా పర్యటించామని, తెలంగాణలోపర్యటన తర్వాత మహరాష్ట్ర వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ చీఫ్ ఇంజనీర్ రాజు, కోఆర్డినేటర్ జగన్, పీఐఎం స్పెషలిస్ట్ నాగరాజు, ఎక్జ్యూటివ ఇంజనీర్ మంగయర్కరసి, సుబ్బారావు, కార్తికేయన్, ఏడీఏ కె.సునీత, అన్నపూర్ణ, తమిళనాడు నీటి పారుదల శాఖ అధికారుల బృందం, ఎస్సారెస్పీ డీఈ రఘుపతి, ఏఈఈ వంశీ, సారిక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్ల రూపాయలతో ఉడాయించిన మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు

పెద్దబజార్, ఆగస్టు 21:నగరానికి చెందిన మెడికల్ ఏజెన్సీ నిర్వహకుడు కోట్ల రూపాయలతో ఉడాయించాడు. నాందేవ్‌వాడ కేంద్రంగా ఏజెన్సీ నడిపిస్తున్న సదరు వ్యక్తి కుటుంబీకులతో కలిసి గాయత్రీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. వైశ్య సామాజిక వర్గానికి చెందిన సదరు వ్యక్తికి గత కొన్నేళ్లుగా మెడికల్ ఏజెన్సి నిర్వహిస్తున్నాడు. నెలనెలా కోట్ల రూపాయలలో టర్నోవర్ జరుగుతుండటంతో పలువురు ఇతనికి పెద్దమొత్తంలో అమ్మకాలు ఇచ్చారు. ఈ జాబితాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాతో పాటు కరీంనగర్, హైదరాబాద్, విజయవాడకు చెందిన బడా ఏజెన్సీల నిర్వహకులు, వైద్యులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉన్నారు. ఏజెన్సీలకు పెద్ద మొత్తంలో చెల్లించాల్సి ఉండగా కొం దరి నుంచి లక్షలు అప్పులు తీసుకున్నాడు. నేడు రేపు డబ్బులు ఇస్తామని చెప్పి తీరా ఈనెల 16 నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఫోన్ స్విచ్ ఆఫ్ ఉండగా ఏజెన్సీకి, ఇంటికి తాళాలు వేసి ఉన్నాయి. తాము మోస పోయామని గుర్తించిన బాధితులు ఒకరికొకరు బయటకు వస్తున్నారు. ఏజెన్సీ నిర్వహకుడు మార్కెట్‌లో ఇవ్వాల్సిన రూ.10 కోట్ల వరకు ఉంటుందని ప్రచారం జరుగుతుంది.

రుద్రూర్‌లో స్వల్ప ఘర్షణ

రుద్రూరు, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ సందర్భంగా రుద్రూరు మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో దుకాణ సముదాయాలను బంద్ చేయిస్తున్న వారిని రుద్రూరు సీఐ జయేష్‌రెడ్డి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు మాల మహానాడు నాయకులకు స్వల్ప ఘర్షణ ఏర్పడింది.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

బోధన్‌రూరల్,ఆగస్టు21: సాలూర మండలం హున్స గ్రామానికి చెందిన మురిగె బస్వరాజ్(24)అనే వ్యక్తి ఈ నెల 17వ తేదిన పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ బుధవారం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం మురిగె బస్వరాజ్ తాగుడుకు బానిసై తల్లిదండ్రులతో గొడవ పడి ఈ నెల 17న పురుగుల మందు సేవించాడని పేర్కొన్నారు. చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని తల్లిదండ్రులకు అప్పగించామన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పలు చోట్ల బంద్ విజయవంతం



బోధన్‌లో బంద్ సందర్భంగా మాలల ర్యాలీ



నగరంలో డిపో ఎదుట ధర్నా చేస్తున్న మాలలు



వర్ని పోలీసుల అదుపులో ఉద్యమకారులు

బోధన్‌రూరల్,ఆగస్టు21: మాల మహనాడు ఇచ్చిన బంద్ బుధవారం బోధన్‌లో కొనసాగింది. మాల మహనాడు, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముందస్తుగా నాయకులను అరెస్టు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా మాల మహనాడు, బీఎస్పీ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నీరడి రవికుమార్, పాండులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును పునర్ సమీక్షించాలని, ఒక వర్గాన్ని దృష్టిలో పెట్టుకుని వర్గీకరణ చేయడం సరికాదన్నారు. ఇంకా 67కులాలు ఎస్సీ జాబితాలో ఉన్నాయన్న అంశాన్ని గుర్తించుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపడం బాధకరమన్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపితే అరెస్టు చేయడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు నాయకులు వాగ్మారే సూర్యకాంత్, డిస్కో సాయిలు, సంజీవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. భారత్ బంద్‌లో భాగంగా పోలీసులు మాల మహనాడు రాష్ట్ర కార్యదర్శి నీరడి ఈశ్వర్, నాయకులు కారంస్వామి, పల్నాటి యాదగిరిలను ముందస్తుగా అరెస్టు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

● ఎస్సీ వర్గీకరణ రద్దు చేసి న్యాయం చేయాలి

కోటగిరి,ఆగస్టు21: ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేసి తగిన న్యాయం చేయాలని, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘం డిమాండ్ చేసింది. వర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం ఇచ్చిన భారత్ బంద్ కోటగిరి ఉమ్మడి మండలంలో విజయవంతమైంది. కోటగిరిలో వ్యాపార సంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పొతంగల్‌లో బంద్ పాక్షికంగా కొనసాగింది. కోటగిరి మండల కేంద్రంలో మాల మహనాడు సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి తహసీల్దార్, పోలీస్ స్టేషన్‌లలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాల మహనాడు సంఘం నాయకులు మిర్జాపూర్ సాయన్న మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు సంఘం నాయకులు కాలే సాయిలు, జంగం సాయిలు, మారుతి, శివ తదితరులు పాల్గొన్నారు.

● భారత్ బంద్‌లో భాగంగా మాలమహానాడు ధర్నా

సుభాష్‌నగర్: ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత్ బంద్ పిలుపులో భాగంగా మాలమహానాడు ఆధ్వర్యంలో జి ల్లా కేంద్రంలోని డిపో-1 ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. బంద్‌లో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, పెట్రోల్ బంక్‌లు, వ్యాపార సముదాయాలను బంద్ చేయించారు. డిపో ఎదుట బస్సులు బయటకు రాకుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్ మాట్లాడుతూ మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఏబీసీడీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని చెప్పిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రాలకు వర్గీకరణ ఎలా ఇస్తుందని అన్నారు. వర్గీకరణ అంశాన్ని పునఃపరిశీలించాలని కోరారు. లేదంటేఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంగారు సాయిలు, చంద్రశేఖర్, సుశీల్‌కుమార్, నీరడి లక్ష్మణ్, నాగరాజు, చందు, రాజు, పులిజైపాల్ తదితరులు పాల్గొన్నారు.

● చందూర్‌లో బంద్.. వర్నిలో విఫలం

వర్ని: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఇచ్చిన తీర్పును నిరసిస్తూ బుధవారం తలపెట్టిన బంద్ చందూర్ మండల కేంద్రంలో విజయవంతం కాగా వర్ని మండలంలో విఫలం అయింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించుకోవాలని ఆందోళనకారులు విజ్ఞప్తి చేశారు. నిరసనలో ఇందూర్ సాయిలు, పోతరాజు మహేందర్, అశోక్, భాస్కర్, చందూర్, ఘన్‌పూర్ మాల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

● భీమ్‌గల్‌లో భారత్ బంద్ విజయవంతం

భీమ్‌గల్: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ మీద ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకంగా దేశంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు భీమ్‌గల్ పట్టణంలో మాల సంక్షేమ సంఘం ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం భారత్ బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ ఇదీ కేవలం కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీలో విబేదాలు సృష్టించడానికి వర్గీకరణను తీసుకువచ్చారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమిడి దేవిదాస్, పర్స రత్నయ్య, పర్స అనంతరావు, కునే రమేష్, మేకల శ్రీనివాస్, బట్టు అనిల్, నందు, సురేష్, బీమ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

● ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నవీపేటలో రాస్తారోకో

నవీపేట: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహనాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని బాలుర పాఠశాలను మూసి వేయడానికి యత్నిస్తున్న 12మంది మాల మహనాడు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంగెం శ్రీనివాస్, గౌరు రాజు, బుచ్చన్న, సాయిలు, రాములు, శ్యామ్, సతీష్, మోహన్, తదితరులున్నారు.

● ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల ధర్నా

వేల్పూర్: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం వేల్పూర్ మండల కేంద్రంలో మాలలు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు మండల గ్రామాల నుంచి వేల్పూర్‌కు చేరుకున్న మాల సంఘాల సభ్యులు, మాల ఉప కులాల సంఘాల సభ్యులు వేల్పూర్‌లోని ప్రధాన వీదులగుండా ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఎస్సీవర్గీకరణపై సుప్రీం కోర్టు ఏడు జడ్జిల ధర్మాసనం ఇచ్చిన తీర్పును పున సమీక్షించుకోవాలన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెప్పినట్టు జాతులను ఏకం చేయాలి కానీ విడగొట్టరాదని చెప్పిన ఆర్టికల్ 341వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని నాయకులు కోరారు. అనంతరం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామాల మాల సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మాల ఉపకులాలు, బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీవర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించుకోవాలని, రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెప్పినట్టు జాతులను ఏకం చేయాలని వీడగొట్టరాదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూగ ప్రభాకర్, శెట్‌పల్లి నారాయణ, కొంతం, మురళీధర్, పూర్ణచందర్, మచ్చర్ల ప్రభాకర్, కోమన్‌పల్లి రాజన్న, గంగన్న, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

● వర్నిలో ఆందోళనకారుల అరెస్టు

వర్ని: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను నిరసిస్తూ బుధవారం వర్ని పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. వర్గీకరణ రద్దు కోసం బంద్ పిలుపులో భాగంగా పోలీసులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాల ఉద్యమకారులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గైని గోపి, సంజీవ్, రామచందర్, కార్తీక్, సునీల్, సుభాష్, అశోక్, బస్వంత్, వినోద్, మల్లేష్‌లను అదుపులోకి తీసుకున్నారు.

అడ్డు అదుపు లేకుండా అడవుల నరికివేత

సిరికొండ ఆగస్టు 21: నిజామాబాద్ జిల్లాలో అడవులు ఉన్నాయంటే అది ఒక్క సిరికొండ మండలంలోనే ఉన్నాయని అధికారులు చెప్పుకుంటారు. అదే మండలంలో గురిజనుల అడవీపై మాకే హక్కు ఉందంటూ విచ్చలవిడిగా అడవులను నరికివేస్తున్న ప్రభుత్వం, అధికారులు కళ్లప్పగించి చోద్యం చూస్తున్నారని ప్రజలు కళ్లు, నోళ్లు మూసుకుంటున్నారు.మండలంలో ఇక అడవులు, గుట్టలు ఏమైనా మిగిలి ఉంటాయా అని గిరిజనేతరులు చర్చించుకుంటున్నారు. నిన్న జంగిలోడి తండా, నేడు తూంపల్లి సెక్షన్‌లోని దొంగచెరువు ప్రాంతం,గుడిలింగాపూర్, ,పందిమడుగు,దూప్యతండాలో కొండలను రాత్రికి రాత్రే మైదానులుగా మారుస్తున్నారు. సిరికొండకు నాలుగు కిలో మీటర్ల దూరాన గల బొడ్డుమామిడి చెరువు ఎఫ్‌టీఎల్‌లో అడవీని పెట్రోలు రంపాలతో కోసి కుప్ప వేశారు. శ్రీలొంకరామలింగేశ్వర ఆలాయానికి వెళ్లే రోడ్డు ప్రక్కనే ఐదారు ఎకరాలలో అడవీని నరికి వేసి మైదానంగా మార్చివేశారు. ఇంత జరుగుతున్న అటవీశాఖ ఉన్నాతాధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారించడం విడ్డూరంగా ఉంది. పేద మధ్యతరగతి వారికి 2005లో ఆనాటి ప్రభుత్వం సిరికొండ సమీపాన 532 సర్వే నెంబర్‌లు ఇస్తే అది మాఅటవీ భూమి అని సాగుచేసుకోవడానికి వేల్తె అడ్డుకునే అటవీ శాఖ అధికారులకు అడివంత మైదానాలుగా మారుతుంటే అక్కడ అడ్డుకోవడానికి వీళ్లకు చేతులు రావా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రోడ్లు వేస్తే అడ్డుకోవడానికి పరిగెత్తుకుంటే వచ్చే అటవీ శాఖ అధికారులు ఎక్కడ అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాకాల నుండి పందిమడుగు వచ్చే రోడ్డును నిలిపివేశారు. చీమన్‌పల్లి-శాంతినగర్ మధ్యలో వేములవాడ వెళ్లె రోడ్డును నిలిపివేశారు. కొండపూర్ నుంచి రెడ్డిపేట్ బడి తండా వ



దూప్యతండా శివారులో చదును చేసిన దృశ్యం

రకు కామారెడ్డి వెళ్లె డబుల్‌రోడ్డు పనులను నిలిపి వేసిన ఘనత అటవీ శాఖ అధికారులకు దక్కింది. ఏమంటే అటవీ శాఖ అనుమతి కావాలంటారు. అడవులను నరికివేయడానికి అనుమతినిచ్చారా అని స్థానికులు నిలదీస్తున్నారు.తూంపల్లి సెక్షన్ పరిదిలో దొంగ చెరువు నుండి గర్గెపహాడ్ సమీపాన, మాలగుట్ట ప్రాంతంలో, గుడిలింగాపూర్, దూప్యతండా, పందిమడుగు సెక్షన్‌లో పాకాల లో,రావుట్ల సెక్షన్‌లో పిప్రి, హొన్నాజిపేట్ సెక్షన్‌లో ముషీర్‌నగర్, కొండపూర్ శివారులో అడవి మైదానంగా మారిపోయింది. జంగిలోడి తండా వెనుకాల అడివిని ఇష్టారీతిగా నరికి వేయడంతో పాటు జెసీబీలు, ప్రంట్‌బ్లేడ్ గ్రాక్టర్లతో రాత్రికి రాత్రి అడవులన్ని పొలాలుగా మారుతున్నాయి.

సిరికొండ లో అడవీ నరికివేసే సంస్కృతి లేకుండే కాని రెండు మూడు రోజులుగా బొడ్డుమామిడి చెరువు శిఖంలో ఇష్టారీతిగా నరికివేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది జంగిలోడి తండా గొడవలో మునిగి పోయిన విషయం గమనించిన వారు సిరికొండ అడవీలో నరికివేతకు పాల్పడడం ఆందోళనకరం. ఇప్పటికే వర్షాలు కురువక తీవ్రమైన ఆందోళనలో రైతాంగానికి ఉన్న అడవీ కాస్త ఆవిరైతే మేమంత ఏమి చేయాలో పాలుపోవడం లేదని సిరికొండ వాస్తవ్యులు ఆవేదన చెందుతున్నారు.

● అధికారులకు ఏజెంట్లుగా మారిన కొందరు నేతలు

తూంపల్లి, పాకాల,జినిగ్యాల, పందిమడుగు,దూప్యతండాలో కొంతమంది నేతలు అటవీ శాఖ అధికారులకు రహస్య ఏజెంట్లు మారి అడవులను నరికివేతను పోత్సమిస్తున్నారని గ్రామాల్లో ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ఎకరాన 30 వేలు, బోరుబావి తవ్వకుంటే అదనంగా పదిహేను వేల నుండి 20వేలు వసూలు చేస్తూ అటవీ శాఖ అధికారులకు అందజేస్తున్నారని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు.

● ఉన్నాతాధికారులు స్పందించాలి

గ్రామాల్లో అడ్డువు అదుపు లేకుండా అడవుల నరికి వేతను అటవీ శాఖ ఉన్నాతాధికారులు తక్షణమే స్పందించి అడ్డుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఉన్నాతాధికారులు జోక్యం చేసుకోకుంటే ఉన్న అడవీ ఏమాత్రం మిగిలే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. అడవీ శాఖ అధికారలంటే ఎవరికి లెక్కలేకుండ పోయిందంటున్నారు. అధికారులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

అడవుల నరికివేత మా దృష్టికి వచ్చిందని

నరికివేతను అడ్డుకోవడానిక ప్రయత్నిస్తున్నట్లు రేంజ్ అధికారి చెప్పారు.అడ్డగోలుగా నరికివేస్తున్న విషయం అటవీశాఖ ఉన్నాతాధికారులకు,జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసికెళ్లి నట్లు ఆయన చెప్పారు.

\- వినయ్‌నాయక్, రేంజ్ అధికారి

రైతు సమావేశానికి బీజేపీ మద్దతు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: ఈనెల 24న రైతు సమావేశానికి బీజేపీ పార్టీ పూర్తి మద్దతునిస్తుందని బీజేపీ నాయకులు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ ఎన్నికలకు ముందు ఏం చేసిందో మోదీ నాయకత్వంలో అమలవుతున్నాయన్నారు. రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన మాటను తప్పడం వారికి అలవాటు అని బీజేపీ పార్టీని విమర్శిస్తే సహించేదిలేదని, గత ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేస్తే రూ.17వేల కోట్లు ఖర్చు అయ్యాయని, రాష్ట్రస్థాయి బ్యాంకర్ల లెక్కల ప్రకారం 47లక్షల రైతులకు రూ.49వేల500కోట్లు అవసరమని తూతూ మంత్రంగా రుణమాఫీ చేయడం ఏంత వరకు సమంజసమని వారు అన్నారు. కాంగ్రెస్ నాయకుడు మార చంద్రమోహన్ బీజేపీని విమర్శించే నైతిక హక్కులేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, బీజేపీ నాయకులు ద్యాగ ఉదయ్, నూతుల శ్రీనివాస్, పాన్‌శీను, పొల్కం వేణు, రంగన్న, జక్కం పోశెట్టి, ఆరే రాజేశ్వర్, పెద్దోళ్ళ భరత్, తోట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో

ఆర్మూర్‌టౌన్,ఆగస్టు21: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని డీఎంఅండ్‌హెచ్‌వో రాజశ్రీ బుధవారం ఆకస్మికంగా తనిఖీనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రోగులతో డాక్టర్‌ల పనితీరు విషయమై అడిగితెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. విషజ్వరాలు రావడంతో క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెరిగేలా చూడాలని, ఆపరేషన్ లేకుండా నర్మల్ డెలివరీలు అయ్యేలా డాక్టర్‌లకు సూచించారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రమేష్, జిల్లా ఏరియా ఆసుపత్రి డాక్టర్ శివశంకర్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ రవికుమార్, డాక్టర్‌లు, సిబ్బంది ఉన్నారు.

వ్యాయామం చేస్తూ ఏఎస్సై మృతి

ఖిల్లా, ఆగస్టు 21: నగరంలోని ఒకటవ టౌన్‌లో పనిచేస్తున్న దత్తాద్రి (52) ఏఎస్సై బుధవారం వ్యాయామం చేస్తూ తన ఇంటి వద్ద ఒకేసారి కిందపడి మృతి చెందాడు. నగరంలోని గాయత్రీనగర్‌లో నివాసం ఉండే దత్తాద్రి ఉదయం వేళ తన ఇంటి వద్ద వ్యాయామం చేసే సమయంలో కింద పడ్డాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో ఆయనను పరిశీలించిన వైద్య సిబ్బంది అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో గత ముప్పై ఏళ్లుగా పనిచేస్తున్న ఆయన కానిస్టేబుల్‌గా చేరారు. ఆయన మృతి పట్ల స్నేహితులు, బ్యాచ్‌మెంట్‌లు దిగ్భ్రాంతికి లోనయ్యారు.ఇటీవల పోలీస్ శాఖలో ఏదో ఒక పని ఒత్తిడితో సిబ్బంది మృతి చెందడం పోలీస్ శాఖను కలచివేస్తుంది.

వైద్యురాలిపై హత్యకు నిరసనగా విద్యార్థుల ర్యాలీ

ముప్కాల్, ఆగస్టు21: పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఓ మహిళ డాక్టర్‌ను హత్యను ఖండిస్తూ మహిళలపై దాడులను నిరసిస్తూ బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు.ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కర్ణన్ మాట్లాడుతూ మహిళ డాక్టర్‌పై దుండుగులు అత్యాచారం, హత్య చేయడం హీనమైన చర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భానుచందర్, ఆకుల లక్ష్మణ్, రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నవీపేట,ఆగస్టు21: మండలంలోని ధర్మారంకు చెందిన విడగొట్టు సాయిలు(50)అనే వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడని ఏఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. గత నెల 16న సాయిలుకు ధర్మారం వద్ద ట్రాక్టర్ ఢీకొనడంతో అతడికి తీవ్ర గాయాలు కాగా వెంటనే అతనిని జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సాయిలు మృతి చెందాడని మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

మోడల్, కేజీబీవీల టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

నవీపేట,ఆగస్టు21: రాష్ట్రంలోని మోడల్ పాఠశాల, కస్తూర్భా బాలికల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్(తెలంగాణ ప్రొగెసివ్ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, కస్తూర్భా బాలికల పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ పాఠశాలలు ఏర్పడినప్పటి నుండి ఇంత వరకు బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టలేదని వెంటనే సంబంధిత ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లతో పాటు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తదితరులున్నారు.

మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలి

బోధన్‌రూరల్,ఆగస్టు21: మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు బాధాకరమని వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకువస్తుందని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల డైరెక్టర్ అంజనా దేవి, లయన్స్ ప్రతినిధులు బాలగంగాధర్ రావు, పాండురంగారావు, పాపారావు తదితరులున్నారు.

పలు దుకాణాల్లో ప్లాస్టిక్‌పై తనిఖీలు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: మున్సిపల్ పరిధిలోని పలు దుకాణాలలో మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్‌పై తనిఖీలు నిర్వ హించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, కమి షనర్ రాజు ఆదేశాల మేరకు బుధవారం పలు దుకాణాలలో ప్లాస్టిక్‌ను తనిఖీ నిర్వహించి ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్ పెక్టార్ గజానంద్, పర్యవరణ ఇంజనీర్ పూర్ణమౌళి, మున్సి పల్ సిబ్బంది అక్షయ్, రవి, ప్రశాంత్, నరేష్, సంతోష్, నర్స య్య, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

డొంకేశ్వర్, ఆగస్టు21:చదువు మధ్యలో మానేసి చదువుకోవడానికి ఆసక్తి ఉన్న వారికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్టడి సెంటర్ ద్వారా ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం.సురేష్‌కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు సెప్టెంబర్ 10వరకు ఏలా ంటి అపరాద రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. సెప్టెంబర్ 11నుంచి 3వ తేదీ వరకు అపరాధన రు సుముతో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఆసక్తిగల వారు ఆయా జిరాక్స్ కాపీలతో పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

మెండోరలో ఒకరి మృతి

మెండోర, ఆగస్టు21: మండల కేంద్రానికి చెందిన సాకలి లక్ష్మణ్(65) కాకతీయ కాలువలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు మంగళవారం ఉదయం దోబి ఘాట్ వద్ద బట్టలు ఉతికి స్నానం చేయడానికి కాకతీయ కాలువలో దిగగానే నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి గల్లంతయ్యాడని మృతదేహం బుధవారం ఉదయం మెండోర శివారులో లభ్యమైనట్టు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడు మెండోర గ్రామానికి ఉపాధి కోసం బట్టలు ఉతకడానికి 15ఏళ్ళ క్రితం కుటుంబసభ్యులతో వచ్చారని, ఊరుగాని ఊరు వచ్చి ప్రాణం పోయిందని కుటుంబసభ్యులు కన్నీటిపర్వంతమయ్యారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రజక సంఘం నాయకులు కోరారు.

వివేక్‌నగర్‌తండాలో తాళం వేసి ఇంట్లో దొంగతనం

● నిందితుడి అరెస్టు, రిమాండ్

జక్రాన్‌పల్లి, ఆగస్టు21:మండలంలోని వివేక్‌నగర్‌తండా గ్రామంలో తాళం వేసి ఇంట్లో దొంగతనం జరిగినట్టు ఎస్సై తిరుపతి తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వివేక్‌నగర్‌తాండా గ్రామానికి చెందిన బానవత్ సురేష్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెళ్లారని తెలిపారు. ఇంకు ముందు బానవత్ సురేష్ దగ్గర కూలీ పని చేసిన కోనేరు నరేష్ మంగళవారం రాత్రి ఇంటికి వచ్చి తాళలు పగులగొట్టి బీరువలో ఉన్న రెండు తులాల బంగారు నెక్లెస్, తులం జత బంగారు బుట్టకమ్మలు, బంగారు ఉంగారం, 20తులాల జత వెండి పట్టగొలుసులు, రూ.లక్ష నగదును నిందితుడు నరేష్ దొంగలించి పరారయ్యాడని ఎస్సై తెలిపారు. ఈ దొంగతనం విషయమై బానవత్ సురేష్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్టు ఎస్సై తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి సొమ్మును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో ఒకరి మృతి



జనార్దన్‌చారి(ఫైల్)

బోధన్‌రూరల్,ఆగస్టు21: బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జనార్ధన్ చారి బుధవారం తిరుపతిలో గుండెపోటుతో మృతి చెందారు. జనార్ధన్ చారి కుటుంబ సభ్యులతో తిరుపతి వెళ్లి మెట్లపై నుండి దర్శనానికి వెళ్తుండగా ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు స్వర్ణకార సంఘం నాయకులు తెలిపారు. అతని వెంట భార్య, కుమార్తె ఉన్నారన్నారు. అందరితో కలిసిమెలిసిగా ఉండే జనార్ధన్ చారి ఆకస్మాత్తుగా చిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం బాధకరమన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పరిశీలన



ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు21: మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఎల్ఆర్ఎస్-2020లో దరఖాస్తు చేసుకున్న వాటిని ప్లాట్ల వద్దకు వెళ్ళి దరఖాస్తుల లాగిన్ విధానాన్ని పరిష్కరించే విధానాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్‌సింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారి ఆంజనేయులు, ఇరిగేషన్ ఏఈ పవన్,సిబ్బంది పాల్గొన్నారు.

● జక్రాన్‌పల్లిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి అడిషనల్ కలెక్టర్

జక్రాన్‌పల్లి:మండల కేంద్రంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను బుధవారం జిల్లాఅడిషనల్ కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ కింద ఇళ్ల నిర్మాణం కో సం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ప్లాట్లను క్లీయరెన్స్ కోసం అడిషనల్ కలె క్టర్ పరిశీలించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ పథకం వచ్చిన దరఖాస్తులను పరి శీలించేందుకు మండల స్థాయి అధికారులతో ఆయన పలు సూచనలు, సలహాలు అందిస్తూఅవగాహన కల్పించారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో సతీష్‌కు మార్, ఎంపీవో యుసుఫ్‌ఖాన్, ఆర్ఐ ప్రవీన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

● ఘన్‌పూర్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలి

డిచ్‌పల్లి: ఎల్ఆర్ దరఖాస్తుల పట్ల అధికారులు వెంటవెంట ఆన్‌లైన్‌లో నమోదు చేసి సర్వే నంబరు ప్లాట్ల తాలూకు రోడ్లు, ఎలాంటి సమ స్యలు రా కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ సూచిం చారు. బుధవారం మండంలోని ఘన్‌పూర్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలిం చారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్ అధికారులు నిర్లక్ష్యం చే యవద్దని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీందర్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, సంతోశ్, కార్యదర్శి రమేశ్, ఉన్నారు.

● ధర్మారంలో పంచాయతీ పరిశుభ్రత పరిశీలిస్తున్న డీపీవో

డిచ్‌పల్లి,మండలంలోని ధర్మారంలో ఎల్ఆర్ఎస్ సర్వేతో పాటు పంచాయతీ సిబ్బంది పనుల తీరును జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులను పంచాయతీ కార్యాలయం కు పిలుపించుకొని దర ఖా స్తులను పరిష్కరించాలని, అదే విదంగా క్లోరినేషన్ ట్యాంకులను చేయాలని పంచా యతీ కార్యదర్శిని ఆదేశించారు.సమయపాలన పాటించాలని సూచించారు.

● ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలి

డిచ్‌పల్లి:కలెక్టర్ఆదేశాల మేరకు నిజామాబాద్ డివిజన్ స్థాయిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని డీఎల్పీవో శ్రీనివాస్ సూచించారు. బుధ వారం నడిపల్లి పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులను జీపీ ఈవో కిషన్‌రావులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ బాధితులకు సర్వే నంబర్లు సక్రమంగా చూపాలని త్వరలోజీపీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ లిస్ట్ పకడ్బందీగా తయారు చేయలన్నారు.

● ఏర్గట్లలో ఎల్ఆర్ఎస్ తనిఖీలు

ఏర్గట్ల:మండలంలోని పలు గ్రామాల్లో స్థలాలు కొనుగోలు చేసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసున్న వారిస్థలలను బుధవారం అధికారులు తనిఖీలు చేశారు. 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న యజమా నులకు సం బంధించిన స్థలలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 150 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీవో శివచరణ్ తెలి పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శిలు పాల్గొన్నారు.

● ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

నవీపేట: ఎల్ఆర్ఎస్ రెగ్యులైజేషన్‌కు సంబంధించిన దరఖాస్తులను బుధ వారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా నవీపేటతో పాటు మండ లంలోని పలు గ్రామాలలో దరఖాస్తుదారులకు సంబంధించిన స్థలాలను అధి కారులు పరిశీలించారు. నవీపేట గ్రామ పంచాయతీ పరిధిలో 404ఎల్ ఆర్ఎ స్ దరఖాస్తులు రాగా మండలంలోని అన్ని గ్రామాలలో కలుపుకుని 953దర ఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు.

మాక్లూర్ ఎస్సైగా రాజశేఖర్

మాక్లూర్,ఆగస్టు21: మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌లో బుధ వారం మాక్లూర్ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా రాజశేఖర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. బోధన్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పని చేసిన ఆయన బదిలీపై మాక్లూర్‌కు వచ్చారు. శా ంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా ఉంటానని, మండ లంలో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు లేకుండా చట్టపరంగా చర్యలు తీసుకుం టానని అన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలని రాస్తారోకో



మామిడిపల్లిలో రాస్తారోకో చేస్తున్న రైతు సంఘం నాయకులు



ఏర్గట్లలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



మెండోరలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్‌రూరల్, ఆగస్టు21: రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాం డ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. మామి డిపల్లి, గోవింద్ పేట్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేయడంతో ఇరు వైపుల వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోగటి భూమన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతలందరికి ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు వాగ్ధానం చేసి ఇప్పుడు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడంలేని విమర్శించారు. ఇప్పటికీ సుమారు 40శాతం మంది రైతులు రుణమాఫీ జరగకపోవడంతో అనేక అవస్థలు పడుతూ బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఏలాంటి కొర్రిలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్కారం పోశెట్టి, నడ్పి గంగారాం, తూర్పు రాజన్న, ముత్యా ల గంగారెడ్డి, పెంట గంగారెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

● ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి : ఐకాస

ఆర్మూర్‌రూరల్: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని రైతు ఐక్యకార్యాచరణ కమిటీ నాయ కులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఏఐకేఎస్ కార్యాల యం కుమార్‌నారాయణ భవన్‌లో వారు విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు వి.ప్రభాకర్, ఇట్టెడి లింగారెడ్డి, దేగాం యాదాగౌడ్, నూతుల శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల ప్రచారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వామని రూ.లక్ష రుణాలు చేయడం విఫలమైంది విమర్శించి, తాము అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్ధానం చేసి ఇప్పుడు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నాటి ఎన్నికల సం దర్భంగా అనేక వాగ్ధానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క వాగ్ధానం కూడా పూర్తి చేయలేదని వారు విమర్శించారు.ఈనెల 24న నిర్వహించ తలపెట్టిన చలో ఆర్మూర్ పోస్టర్లను వారు ఆవిష్కరిం చారు. రైతులందరు చలో ఆర్మూర్ కార్యక్రమంలో హాజరై విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరాం, సుక్కి గంగాధర్,పాల్గొన్నారు.

● ప్రతీ రైతుకి రుణమాఫీ చేయాలి లేదంటే ఉద్యమం ఉధృతం

మెండోర:రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ రైతుకు రుణ మాఫీ చేయాలని లేదంటే రైతులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డీసీసీబీ డైరెక్టర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయ కులు రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో శేఖర మాట్లాడుతూ కాంగ్రెస పార్టీ నాయకులు దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు వేసి ఆగస్టు 15వ తేదీ లోపు ప్రతీ రైతుకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన మాట మరిచి పోయి కేవలం రాష్ట్రంలో 30శాతం మందికే రుణమాఫీ జరిగిందని, ఇంక 70శాతం మంది రైతుల రుణమాఫీ చేయకుండా ఎందుకు మోసం చేశా రని ప్రశ్నించారు. నియోజకవర్గంలో కొంత మంది కాంగ్రెస్ నాయకులు మొన్న రైతు ధర్నాను దృష్టిలో పెట్టుకొని దొంగ ధర్నా అని మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని విమర్శించారు. రైతులతో కలిసి 24వ తేదీన ఆర్మూర్‌లో మహా ధర్నా నిర్వహిస్తున్నామని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ రైతులు రుణ మాఫీ జరిగే వరకు కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ తలారి గంగాధర్, సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, తాజామాజీ సర్పంచ్‌లు సామ గంగా రెడ్డి, మచ్చర్ల రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం

ఏర్గట్ల: రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ ఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ మండలంలో 4264 మందికి కేవలం 997 మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. ఇచ్చిన హామీను నెరవేరుస్తామని దేవుళ్లపై ప్రతిజ్ఞ చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు పూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సింగసారం గంగారాం, బద్ధంప్రభాకర్, నాగిరెడ్డి రాజేందర్, కట్కుం సాగర్, రాజారం సహదేవ్, గడ్డె గంగాధర్, పోశయ్యరాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● రూ.2లక్షల రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

మోర్తాడ్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయ డంలో విఫలం చెందిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, మాజీఎంపీపీ శివలింగు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఆగస్టు 15తేదీ లోపు చేస్తామని, ఇప్పటి వరకు 30శాతం మందికి మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. 70శాతం మంది రైతులకు అడ్డగోలు నిబంధనలు పెట్టి రుణమాఫీ చేయడంలేదన్నారు. ప్రతీ రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమా ండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు తీగెల సుభాష్, సందీప్, ఏనుగు రాజేశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ప్రతినిధులు

● రుణమాఫీపై నేడు డిచ్‌పల్లిలో ఆందోళన

డిచ్‌పల్లి: ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రైతు రుణ మాఫీ చే యకపోవడం నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు నేడు డిచ్ పల్లిలో ఆందోళన చేస్తున్నట్లు మండల బీఆర్ఎస్ ప్రతినిధులు నల్ల వెల్లి సాయిలు, దాసరి లక్ష్మీనర్సయ్య, కృష్ణలు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారంటీలు హామీ పూర్తి చేయలేదని, హరీశ్ రావు, రాజీనామా చేయలని కోరడం సిగ్గు చేటు అన్నారు. రైతురుణ మాఫీ 30శాతం మాత్రమే జరిగిందని, 70శాతం రైతులు, బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, మాఫీ పై సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు పొంతన లేకుండా సమాధానాలు ఇస్తున్నా రని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, హాజరుకావాలని వారు కోరారు.ఈవిలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ ప్రతినిధులు పద్మరావు, సుదం నాయక్, నడిపన్న, అంజయ్య, నయిం, ప్రమోద్, పాల్గొన్నారు.

నగరంలో మున్సిపల్ కమిషనర్ పర్యటన



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న నగర పాలక కమిషనర్

సుభాష్‌నగర్, ఆగస్టు 21: నగరంలోని 39వ డివిజన్‌లో నగర పాలక సంస్థ కమీష నర్ మంద మకరంద్ పర్యటించారు. బుధవారం 39వ డివిజన్‌లోని గౌతంనగర్ తది తర ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ లోని పారిశుద్ధ్య పనులు డ్రైనేజీ నిర్వాహణ వ్యవస్థ, తాగునీటి సరఫరా స్ట్రీట్ లైటింగ్, వనమహోత్సవం తదితర పనులపై ఆయా విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులు పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పారిశుద్ధ్యం డ్రైనేజీ పనులను వెంటవెం టనే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లలిత కృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

నగరంలోని లోతట్టు ప్రాంతాలను నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ పర్య టించారు. బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి బోధన్ రోడ్‌లో నీరు నిలిచిపోవ డంతో కమీషనర్ అక్కడికి చేరుకొని పరిశీలించారు. సిబ్బందితో కలిసి నీరు తొలగిం చేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం డి-54 కెనాల్‌ను పరిశీలించారు. అధికా రులు వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

పొతంగల్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

కోటగిరి,ఆగస్టు21: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వం నియమించడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చే శారు. పొతంగల్ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ శంకర్ మాట్లాడుతూ బా న్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పోచారం శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి చేశార ని పేర్కొన్నారు.గత ప్రభుత్వాల్లో మంత్రిగా, స్పీకర్‌గా పని చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేబినెట్ హోదాను ఇవ్వడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈసందర్భంగా ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, ఏజాజ్ ఖాన్,శంకర్ పటేల్, హన్మంతు, మాణిక్‌అప్ప,వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

● అర్హులందరికీ వర్తింపజేస్తుంది : ఆర్డీవో రాజేందర్ కుమార్

డిచ్‌పల్లి,ఆగస్టు 21 రుణ మాఫీ జరగని రైతులు ఆందోళన కావొద్దని ఆర్డీవో రాజేందర్ కుమార్ అన్నారు. మండలంలోని రాంపూర్,నడిపల్లి, యానంపల్లి, లో రుణ మాఫీ కాని రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతుల శ్రేయ స్సు దృష్ట్యా రుణ మాఫీ కాని రైతులు ఆధార్, కార్డు, పట్టా పాస్ పుస్తకం జి రాక్స్‌లను వ్యవసాయాధికారులను అందజేయాలని సూచించారు. రుణ మాఫీ విషయంలో ఎలాంటి దిగులు చెందరాదన్నారు. ఈ సమావేశంలో తహసీ ల్దార్ ప్రభాకర్, సీఐ మల్లేశ,డైరెక్టర్ న్యాస రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆనాటి కట్టడాలు చరిత్రకు ఆదర్శలు

● నర్సింగరావు పుస్తకం ఆవిష్కరించిన రిజిస్ట్రార్

డిచ్‌పల్లి,ఆగస్టు21:పూర్వం పల్లికొండలో నిర్మించిన విధానం చాలా గొప్ప దని టీయూ రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి అన్నారు. బుధవారం బాల్కొండకు చెందిన నర్సింగరావు, అల్లకొండ ఊరు-ఉద్భవం అనే అంశంపై 5ఆల యాలకు ప్రసిద్ధి అనే చరిత్ర పుస్తకం నర్సింగరావు రిజిస్ట్రార్‌కు అంద జేశారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. తాను రాసిన పుస్తకాలకు గుర్తింపు ఇవ్వాలని నర్సింగ రావు కోరారని తెలిపారు. 1059 సంవత్సరాల రాజుల పాలనలో ఖిల్లా నైసర్గిక స్వరూపం ఉందని ఆనాటి కట్టడాలు శిథిలావస్థలో ఉన్నాయని గ్రా మం చుట్టూ ఖిల్లా చెందిన భూములు రక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

జీజీహెచ్‌లో రక్షాబంధన్ వేడుకలు

పెద్దబజార్, ఆగస్టు 21: ఆధ్యాత్మికవేత్తలు బ్రహ్మకుమారీలు సునీతబెహన్, శ్రీనివాస్ బృందం బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్‌కు, ఆసుపత్రి సిబ్బందికి రక్షాబంధన్ పురస్కరించుకొని రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది సేవలు విలువకట్టలేనివని కొనియాడారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న జూడాలకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌లు, పాల్గొన్నారు.

ఖిల్లా డిచ్‌పల్లిలో వృద్ధులకు ప్రత్యేక వైద్య శిబిరం

డిచ్‌పల్లి, ఆగస్టు 21 మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో జిల్లా ఆయూశ్ విభాగం ఇన్‌చార్జి నారాయణరావు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వబడుతున్నాయని, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ రావని వైద్యురాలు మాధవి తెలిపారు. చర్మ వ్యాధులు, ఆయుర్వేదిక వైద్య శిబిరంతో పూర్తిగా నయం అవుతాయన్నారు. శుశాంత్, సందీప్, వందన, మురళి, సిబ్బంది ధనలక్ష్మీ, నవనీత, రమేశ్, మాజీద్ పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్

సిరికొండ ఆగస్టు 21: ఆర్మూర్ పట్టణంలో గల చీమన్‌పల్లి గిరిజన గురుకుల పా ఠశాలలో గురువారం నాడు స్పాట్ అడ్మిషన్ అవకాశమున్నందున ఆసక్తిగల విద్యార్థు లు తమ తమ సర్టిఫికేట్లను తీసుకుని రావాలని ప్రిన్స్‌పాల్ సోమ్లు ఒకపత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. ఆరోతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గల గురకుల పాఠశాల లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నందున విద్యార్థులు గురువారం కళాశాలకు హాజర య్యి అడ్మిషన్‌లు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఎస్టీ,ఎస్సీబీసీ విద్యార్థులు, మరియు ఓ.సి విద్యార్థులు స్పాట్ అడ్మిషన్‌కు హాజరు కావాలని ప్రిన్స్‌పాల్ కోరారు.6వ తరగతి లో 10,7వ తరగతిలో-12, 8వతరగతిలో 7,9వ తరగతిలో 19,ఇంటర్‌మీడియట్ మొద టి ఏడాది ఎంపీసీలో 20,బైపీసీలో 20సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్స్‌పాల్ తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

సుభాష్‌నగర్, ఆగస్టు 21:ఎండు గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 260 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్ తెలిపారు. మంగళవారం రాత్రి నగరంలోని ఖిల్లారోడ్ ప్రాంతంలో ఎం డు గంజాయి అమ్ముతున్న షేక్ అస్లామ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 260 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలి పారు. గతంలో సైతం అస్లామ్‌పై మూడు కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై నర్సింహాచారి, సిబ్బంది భూమన్న,రాజన్న, ఆశన్న, అవినాశ్‌లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జూడాల నిరసనలు

పెద్దబజార్, ఆగస్టు 21:తెలంగాణలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రు లలో డ్యూటీ డాక్టర్లకు సరైన డ్యూటీ రూమ్‌లు, వాష్‌రూమ్‌లను అందించాలని జూని యర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట ఓపి సేవలు, ఎంపిక చేసిన వార్డులు, శస్త్రచికిత్సలను బహిష్కరిస్తూ 8వ రోజు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా జూడాలు మాట్లాడుతూ ఆర్జికర్ మెడికల్ కళాశాల బాధిత మహిళలకు న్యాయం జరగాలన్నారు. సిబిఐ విచారణ, సుప్రీం కోర్టు నుంచి ఫాస్ట్‌ట్రాక్ న్యాయం జరగాలని కేంద్ర రక్షణ చట్టం యొక్క అత్య వసర అమలు చేయాలని ఆసుపత్రిలలో అవసరమైన ప్రాంతాల్లో సిసిటివి ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో, ఆసుపత్రులలో స్పెషల్ బలగాలను భద్ర త సిబ్బందిని పెంచాలన్నారు. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మహి ళల ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల కోసం మహిళ భద్రత విభాగాన్ని సృష్టించాలన్నారు. అనంతరం నగరంలోని వేణుమాల్‌లో ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జూడాజిల్లాఅధ్యక్షుడు జితిన్,ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆశిష్,పాల్గొన్నారు.



చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.100	రూ.220	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	రూ.105	రూ.225	రూ. 245

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.74300	రూ.68,500	రూ.890

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : స్త్రీ-2 (హిందీ) (12.30, 3.45, 7.00, 10.15)
స్క్రీన్-2 : శంకర్ దాదా ఎంబిబిఎస్ (12.00, 7.00)
: తంగాలన్ (3.40)
: ఇంద్ర (10.40)
స్క్రీన్-3 : స్త్రీ-2 (హిందీ) (10.00)
: ఆయ్ మేం ఫ్రెండ్స్ అండి (1.15)
: ఖేల్ ఖేల్ మెన్ (హిందీ) (4.20)
: తంగాలన్ (7.20)
: మిస్టర్ బచ్చన్ (10.40)
స్క్రీన్-4 : డబుల్ ఇస్మార్ట్ (1.00)
: కమిటీ కుర్రాళ్లు (4.25)
: ఆయ్ మేం ఫ్రెండ్స్ అండి (7.40)
: వేధ (హిందీ) (10.45)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : తంగలాన్ (10.25, 1.25, 7.25, 10.30)
: మిస్టర్ బచ్చన్ (4.25)
స్క్రీన్-2 : ఇంద్ర (10.05)
: డబుల్ ఇస్మార్ట్ (1.20)
: ఆయ్ మేం ఫ్రెండ్స్ అండి (4.30)
: స్త్రీ-2 (హిందీ) (7.30, 10.25)
స్క్రీన్-3 : ఇంద్ర (12.55, 7.05)
: స్త్రీ-2 (హిందీ) (4.10)
: ఆయ్ మేం ఫ్రెండ్స్ అండి (10.20)

దేవి : కమిటీ కుర్రాళ్లు (11.15, 2.15)
: ఆయ్ మేం ఫ్రెండ్స్ అండి (6.15, 9.15)
నటరాజ్ : ఇంద్ర (11.15, 2.15)
: స్త్రీ-2 (హిందీ) (6.15, 9.15)
విజయ్ : మిస్టర్ బచ్చన్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : డబుల్ స్మార్ట్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్